యూనిట్ 4

# 15. చెట్టుకోరిక

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఏముంది?

★ ఏనుగు అలా ఎగరాలని ఎందుకు అనుకుని ఉంటుంది?

★ ఇలా ఏనుగు ఎగురుతున్నప్పుడు దానికి ఎలా అనిపించి ఉంటుంది? ఏమేమి చూసి ఉంటుంది?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు – అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina117 117 28-08-2012 13:33:04



ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన బుజ్జిమామిడిచెట్టు ఉండేది. దాని సన్నని కొమ్మల మధ్యనుంచి దూరి వెళ్లడం అంటే గాలికి ఎంతో ఇష్టం. ఆ కొమ్మలమీద కూచోడం పక్షులకు ఇష్టం. ఒక్కొక్కప్పుడు కోతులు కొమ్మలను పట్టుకొని ఆడుకుంటూ, ఊగుతూ ఉండేవి. చెట్లతొర్రల్లో చీమలు కాపురం ఉండేవి. ఉడతలు పైకీ కిందికీ తిరుగుతూ సందడిచేస్తూ ఉండేవి. వీటన్నిటితో చెట్టు స్నేహంగా మెలిగేది. ఇవన్నీ చెప్పే కబుర్లు వినడం చెట్టుకు చాలా ఇష్టం.

ఒక రోజున చెట్టు, " మీరు ఎక్కడికి వెళ్ళి వస్తున్నారు?" అని పక్షులను అడిగింది. "గూడు కట్టడంకోసం గడ్డీ, పుల్లలూ ఏరుకొస్తున్నాను," అంది ఒక పక్షి. ఇంకొక పక్షి, "ఆహారంకోసం నేను తిరగని చోటు లేదు. చివరకు ఒక పాప తినడానికి కాసిన్ని గింజలు పెట్టింది," అని ఆనందంగా చెప్పింది.

కోతులు, "మేము ఈరోజు గుడికి వెళ్ళాం. అక్కడ అరటిపళ్ళూ కొబ్బరిచిప్పలూ పెట్టారు. దారిలో జామపళ్ళ తోటకు వెళ్ళాం. ఆ తోటలో పళ్ళు కోసుకొని తిన్నాం. అక్కడే టోపీలు అమ్ముతున్న అబ్బాయి దగ్గర టోపీలన్నీ లాక్కొచ్చాం. ఇవిగో మా తలలమీద చూడు," అంటూ టోపీలను చూపించాయి.

బుజ్జిచెట్టు నవ్వింది. "మీరు భలే తమాషా చేశారే! " అంది. అంతలో చీమలు బారులు కట్టి తొర్రలోకి రావడం చూసింది. చీమల్ని పలకరించింది. "మీరు ఎక్కడికి వెళ్లారు?" అని

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina118 118 28-08-2012 13:33:04


అడిగింది. అందుకు చీమలు "రాబోయేది వానాకాలం కదా! ముందుచూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం," అని చెప్పాయి. "ఊళ్ళో పిల్లలకు ఉసిరికాయలు కోసి ఇచ్చాం; మేము కొన్ని తిని వస్తున్నాం," అని ఉడతలు కూడా చెప్పాయి.

అందరూ వెళ్ళిపోయాక ఒంటరిగా మిగిలిపోయిన బుజ్జిమామిడిచెట్టు నిట్టూర్చింది. "నేనెప్పుడూ ఎక్కడికీ వెళ్ళలేను," అని కన్నీళ్ళు పెట్టుకుంది. "ఏడవకే, నా బుజ్జిచెట్టా" అని పక్కనున్న పెద్దచెట్టు ఊరడించింది. మనం చెట్లం. ఒకచోట స్థిరంగా నిటారుగా నిలిచి ఉంటాం. మనం పక్షులకూ, ఉడతలకూ, చాలా జీవులకూ నివాసం కల్పిస్తాం. మనం ఇలా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలూ, పళ్ళూ ఎలా భరిస్తాం? మనం భూమిని పట్టుకొని ఉండకపోతే మట్టి కోసుకుపోదూ?" అంది పెద్దచెట్టు.

"వీటితో నాకేం సంబంధం?" అని బుజ్జిచెట్టు నిరాశచెందింది.

"నాకు కూడా పక్షుల్లా, కోతుల్లా, చీమల్లా తిరగాలని ఉంది. ఎగరాలని ఉంది," అని బుజ్జిచెట్టు అనుకుంది.

"నిజంగా అలా జరిగితే ఎంత బాగుండును!" అని బుజ్జిచెట్టు వాపోయింది. అలా జరగాలని వనదేవతను కోరుకుంది. బుజ్జిచెట్టు అలా అనుకుందో లేదో, చెట్టువేళ్ళు భూమిలో కదిలాయి. భూమి పైకి వచ్చాయి. "అరే..! నేను కూడా నడుస్తున్నాను." అని బుజ్జిచెట్టు సంతోషపడింది. "నేనిక ప్రపంచమంతా చూసొస్తాను," అంటూ బుజ్జిచెట్టు అడవిలోంచి బయలు దేరింది.



బుజ్జిచెట్టు అలా నడుచుకుంటూ వెళ్లింది. ఒకచోట, దానికి రోడ్డుపక్కన వంట వండు కుంటున్నవాళ్ళు కనిపించారు. నడిచే

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina119 119 28-08-2012 13:33:04


చెట్టును చూసి భయపడి పారిపోయారు.

బుల్లిచెట్టు నవ్వుకుంది. అది నిప్పును చూసింది. ఇదెలా ఉంటుందో? చూద్దామని ఒక కొమ్మను నిప్పువైపుకు వంచింది. నిప్పుతగలగానే కొమ్మ రాజుకుంది. మంటలు పై పైకి ఎగబాకటం మొదలైంది.

"అమ్మో మంట! అమ్మో బాధ!" అంటూ ఏడవసాగింది. "కాపాడండి! కాపాడండి!" అని మొరపెట్టుకుంది. వెంటనే పక్షులు ఈ చెట్టు అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి గాలికి చెప్పాయి. మా స్నేహితుణ్ణి కాపాడమని వేడుకున్నాయి. గాలి గబగబా పైకెళ్ళి ఒక మేఘాన్ని ఇటుగా తోసింది. దాంతో మబ్బు కురవడం మొదలుపెట్టింది. మంట ఆరిపోయింది. బుజ్జిచెట్టు "హమ్మయ్య!" అని ఊపిరి పీల్చుకుంది. బుజ్జిచెట్టు మళ్ళీ ముందుకు నడిచింది. దాని కొమ్మలు చాలా కాలిపోయాయి. దాని అందం కూడా తగ్గిపోయింది. అలా నడుస్తూ నడుస్తూ రామాపురం అనే ఊరు చేరింది.


జీవితంలో ఇంతవరకు అది ఊరెలా ఉంటుందో చూడలేదు. అందుకని అది ఆశ్చర్యంతో అలా చూస్తూ నిలబడిపోయింది. ఇంతలో కట్టెలు కొట్టుకొనేవాళ్ళు ఇద్దరు బుజ్జిచెట్టును చూశారు. దగ్గరకొచ్చి కొమ్మలు విరవడం మొదలెట్టారు. చెట్టెక్కి కాయలు కోసేస్తున్నారు.

"అయ్యయ్యో! ఎవరైనా వచ్చి నన్ను కాపాడండి" అని బుజ్జిచెట్టు కేకలు వేసింది. ఆ కేకలు చీమలు విన్నాయి. వెంటనే పరుగులు తీస్తూ బయటికివచ్చాయి. కట్టెలు కొట్టేవాళ్ల ఒంటిమీదికి పాకి బాగా కుట్టేశాయి. వాళ్లు భయపడి పారిపోయారు. బుజ్జిచెట్టుకు మరికొన్ని కొమ్మలు పోయాయి. తన రూపం చూసుకుని బాధపడుతూ ముందుకు సాగింది. దారిలో దానికి బాగా దాహం వేసింది. ఆకలివేసింది. కాని దాని ఆకలి తీర్చేవారే లేరు.



© SCERT not to be republished


బుజ్జిచెట్టు బాధతో ముందుకు సాగింది. రోడ్డుమధ్యలో నడుస్తున్న చెట్టును చూసి అందరూ తికమకపడ్డారు. చెట్టును తప్పించుకొనే ప్రయత్నంలో బస్సులూ, కార్లు, బళ్ళూ ఒకదాన్నొకటి గుద్దుకున్నాయి.



చెట్టును కావలివాడు చూశాడు. "చెట్టు రోడ్డుమీద నడవరాదు" అంటూ బుజ్జిచెట్టును లాక్కెళ్లాడు.

"అయ్యో! అయ్యో! సాయం చెయ్యండి. నన్ను కాపాడండి." అని బుజ్జిచెట్టు గట్టిగా ఏడ్చింది. ఈసారి కోతులు చెట్టును కాపాడ్డానికి పరుగు పరుగున వచ్చాయి. కావలివాడి మీదకు దూకబోయాయి. కావలివాడు కోతులను తరమడానికి వాటి వెంటబడ్డాడు.

అదనుచూసి బుజ్జిచెట్టు కూడా పరుగెత్తింది. పరుగెత్తి పరుగెత్తి తిరిగి అడవికి చేరింది. తనకు నడక వద్దేవద్దని వనదేవతను వేడుకొంది. తను ముందు ఉన్న చోటనే నిలబడింది.



పక్కనున్న పెద్దచెట్లు "నువ్వు చాలా మారిపోయావు. విశాల ప్రపంచాన్ని చూశావా? తనివి తీరిందా? ఎలా ఉంది నీకు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాయి.

"ఈ అడవిలో ఉన్నంత సుఖం ఇంకెక్కడా లేదని తెలుసుకున్నాను. బుద్ధి వచ్చింది," అని బుజ్జిచెట్టు చెప్పింది.

కొంతకాలానికి బుజ్జిచెట్టుకు కొత్త చిగుళ్ళు వచ్చాయి. కొత్త కొమ్మలు పెరిగాయి. అన్ని జీవులకూ అది నీడనిస్తూ వాటితో ఆనందంగా జీవితం గడపసాగింది.




3rd Telugu FL initial pages fina121 121 28-08-2012 13:33:04

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి





అ) బుజ్జిచెట్టుకు స్నేహితులు ఏ ఏ విషయాలు చెప్పారు?

ఆ) నడక వచ్చిన బుజ్జిచెట్టుకు ఏ ఏ కష్టాలు ఎదురయ్యాయి?

ఇ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఈ) మీరే చెట్టు స్థానంలో ఉంటే ఏమి కోరుకొనేవారు ? ఎందుకు ?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి




అ) కింది వాక్యాలు చదవండి. ఎవరు ఎవరితో అన్నారో పాఠం చదివి చెప్పండి. రాయండి.

1. నిజంగా అలా జరిగితే ఎంత బాగుండునో!
2. ముందుచూపుతో తిండి సంపాదించుకొని దాస్తున్నాం.
3. గూడు కట్టుకోడంకోసం గడ్డిపుల్లలు ఏరుకొస్తున్నాను.
4. మనం ఇలా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలూ పళ్ళూ ఎలా భరిస్తాం?
5. దారిలో జామపళ్ళతోటకు వెళ్ళాం.

ఆ) కింది పేరాలో కొన్ని పదాలు తారుమారయ్యాయి. పాఠం చదివి ఆ పదాలను సరిచేసి రాయండి.

అమ్మో మంట ! అమ్మో <u>ధబా</u> ! అంటూ ఏడవసాగింది. కాపాడండి! కాపాడండి! మొరపెట్టుకుంది. వెంటనే <u>లుక్షుప</u> ఆ అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి <u>లిగా</u> కి చెప్పాయి, మా <u>ణ్ణితుహిస్నే</u> కాపాడమని వేడుకున్నాయి. గాలి గబగబ పైకెళ్ళి ఒక <u>న్నిఘామే</u> ఇటుగా తోసింది. దాంతో <u>బ్బుమ</u> కురవడం మొదలు పెట్టింది. <u>టంమ</u> ఆరిపోయింది. బుజ్జిచెట్టు <u>య్యమ్మహ</u> అని ఊపిరి పీల్చుకుంది.

ఇ) పాఠం చదవండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



1. బుజ్జిమామిడి చెట్టుకు స్నేహితులు ఎవరు ?
2. బుజ్జిమామిడి చెట్టుతో పక్షులు ఏమని చెప్పాయి ?
3. కోతులకు టోపీలు ఎక్కడివి?
4. బుజ్జిమామిడి చెట్టు ఎందుకు ఏడ్చింది ?

© SCERT not to be republished

5. బుజ్జిచెట్టు అందం ఎందుకు తగ్గిపోయింది?

6. బుజ్జిచెట్టును కాపలావాడి చేతి నుంచి ఎవరు కాపాడారు? ఎలా కాపాడారు?

7. బుజ్జిచెట్టు తనకు నడక వద్దని వనదేవతను ఎందుకు వేడుకుంది ?

## III ఆలోచించి రాయండి



**అ) బుజ్జిమామిడి చెట్టు నడవడం మొదలుపెట్టాక ఎదుర్కొన్న కష్టాలను మీ సొంత మాటల్లో రాయండి.**

**ఆ) మీరు చెట్టులాగ కదలకుండా ఒకే చోట ఉంటే ఎలా ఉంటుందో రాయండి.**

## IV పదజాలం



**అ) సూచనలు ఆధారంగా గళ్ళు పూరించండి.**

1. వెన్నెలనిచ్చే మామ
2. కారాన్ని ఇచ్చే కాయ
3. కొక్కొరొకో అనేది
4. అందరూ వేడుకగా చేసుకొనేది
5. వారానికి రోజులు

| | | | | |
|---|---|---|---|---|
| | | మా | | |
| | | మి | | |
| | | డి | | |
| | | పం | | |
| | | డు | | |



**ఆ) పట్టిక చదవండి. పదాలు ఆధారంగా వీలైనన్ని వాక్యాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| నేను<br>హరి<br>మాధవి<br>అలీ<br>జాన్సన్<br>లక్ష్మి | ఆదివారం<br>సోమవారం<br>శుక్రవారం<br>బుధవారం | ఊరికి<br>సినిమాకు<br>సర్కస్‌కు<br>జాతరకు<br>బజారుకు | వెళ్ళింది<br>వెళ్ళాడు<br>వెళ్ళాను |

ఉదా : నేను ఆదివారం సినిమాకు వెళ్ళాను.



.....................................................................

.....................................................................

.....................................................................

.....................................................................

© SCERT Not to be republished




3rd Telugu FL initial pages fina123 123 28-08-2012 13:33:04

## V సృజనాత్మకత



అ) చిత్రం చూడండి. చెట్టు మనిషితో మాట్లాడితే ఏం మాట్లాడుతుందో రాయండి.



చెట్టు : ఈ రోజు ఏం చేయాలనుకుంటున్నావు?

రవి : క్రికెట్ ఆడుకుందామని వచ్చాను

చెట్టు :

రవి :

చెట్టు :

రవి :



ఆ) ఇంటికి నడక వచ్చింది. దాని స్నేహితులైన టీ.వీ., మంచాలు, సెల్‌ఫోన్, వంటసామాన్లతోబాటు అది నడుస్తోంది. ఇల్లు నడుస్తూ పోతున్నప్పుడు ఏ ఏ కష్టాలు ఎదుర్కొంది? దానికి దాని స్నేహితులు ఎలా సహాయంచేసి ఉంటారో ఊహించి రాయండి.

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) పాఠంలోని చెట్టు, పక్షి , కోతి, ఉడత వంటి పాత్రలకు వేషధారణ చేసి కథను నాటకీకరణ చేయండి.

ఆ) ఎవరైనా బాగా పాడినా, నాట్యం చేసినా, నాటకం వేసినా వాళ్ళను మీరు ఎలా మెచ్చుకుంటారు?

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది పదాలను చదవండి. ఖాళీలలో సరైన పదంతో పూరించండి.

(పాడారు, వెళ్ళారు, పొందారు, వెళ్ళింది, చేశారు, చేసింది)

పావని, పద్మ బడికి .................. .వాళ్ళు బడిలో పాటలు.................. . బహుమతులు.................. .పావని నాట్యం.................. .సాయంత్రం ఇంటికి ................ . రాత్రి భోజనం................. .హాయిగా నిద్రపోయింది.





### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | బుజ్జిచెట్టు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | కథను ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | చెట్టులాగా కదలకుండా ఉంటే ఏమవుతుందో ఊహించి రాయగలను. | ఔను / కాదు |
| 4. | చెట్టుకు, రవికి మధ్య సంభాషణను రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina124 124 28-08-2012 13:33:04

# బంగారు పాప



ప్రజ్ఞ చాలా తెలివైన అమ్మాయి. బడిలో టీచర్లకు, ఇరుగుపొరుగువాళ్ళకు, తోటిపిల్లలకు ఆమె అంటే ఎంతో ఇష్టం. ప్రజ్ఞా వాళ్ళ నాన్న అప్పుడప్పుడు ఆమెకు ఒక రూపాయి ఇస్తూండేవాడు. వాటిని ప్రజ్ఞ ఖర్చు పెట్టకుండా దాచుకొనేది. ఆ డబ్బులతో 'కీ' ఇస్తే ఎగిరే విమానంబొమ్మ కొనుక్కోవాలని ఆమె కోరిక.

ప్రజ్ఞ బడికి వెళ్ళే తోవలో ఒక చెట్టు కింద రహీమ్ అనే ఒక వృద్ధుడు బొమ్మల దుకాణం పెట్టాడు. పిల్లలందరూ ఆయనను "రహీమ్ తాత" అని పిలుస్తారు. ఆయన కొయ్యబొమ్మలు చెక్కుతున్నాడు. జిరాఫీ, ఏనుగు, కోతి, పులి బొమ్మలు చాలా బాగున్నాయి. ప్రజ్ఞ వాటిని చూస్తూ నిలుచుంది. "ఏమిటి కావాలి పాపా?" అన్నాడు తాత. "నీ దగ్గర కీ ఇస్తే ఎగిరే విమానం బొమ్మ ఉందా?" అని అడిగింది. "లేదమ్మా, అది చాలా ఖరీదైన బొమ్మ. పట్నంలో ఉంటుంది," అన్నాడు. "పోనీలే తాతా, ఈ బొమ్మలు చాలా బాగున్నాయి. ఎంత?", అని అడిగింది పాప. "అమ్మో! ఇవి అన్నీ చాలా ఖరీదు. ఇవన్నీ నువ్వు కొనలేవు. నువ్వు ఆడుకోడానికి బొమ్మలు కావాలికదా! రోజూ ఇక్కడకు వచ్చి ఆడుకో", అన్నాడు రహీంతాత. పాప చాలా సంబరపడింది.

పాప రోజూ రహీమ్ తాత దుకాణం దగ్గరకు వచ్చి ఆడుకొనేది. తాతకు





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina125 125 28-08-2012 13:33:04

బొమ్మలు చేయడంలో సాయపడేది. ఇద్దరూ మంచి స్నేహితులయారు. ప్రజ్ఞ రానిరోజు తాతకు ఊసుపోయేది కాదు. ఆ రోజు ఆదివారం. ఉదయమే వచ్చింది ప్రజ్ఞ. తాతకు బోలెడన్ని కబుర్లు చెబుతూ ఆడుకుంటూ ఉంది. "తాతా! నా పుట్టిన రోజు ఏప్రిల్ 23. మా నాన్నగారు కొత్తబట్టలు కొన్నారు. డబ్బులు చాలా దాచాను. ఈసారి కీ ఇచ్చే విమానంబొమ్మ కొంటాను. నీకు చూపిస్తాను. నిన్ను కూడా ఆడిస్తాను," అంది ముద్దు ముద్దు మాటలతో. తాత తన పని చేసుకొంటూ ప్రజ్ఞ మాటలు వింటున్నాడు.


తాత చెక్కుతున్న కర్రముక్క పెళుసుగా ఉందేమో, చిన్న కర్రముక్క విసురుగా ఎగిరింది. ఎగిరివచ్చి తాత కంటికి తగిలింది. రక్తం ధారాపాతంగా కారుతూ ఉంది. ప్రజ్ఞ పరిగెత్తుకెళ్లి ఇరుగుపొరుగువాళ్ళను పిలుచుకొని వచ్చింది. డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళారు. పరీక్ష చేశారు. మందులిచ్చి, "కళ్ళజోడు వాడాలి. లేకపోతే కంటికి ప్రమాదం," అని చెప్పారు. పాప ఈ మాటలు విన్నది. ఇంటికి వెళ్ళి తను దాచుకున్న డబ్బులు తెచ్చింది. కళ్ళజోడు ఇమ్మని అడిగింది. డాక్టరుగారు ఈ డబ్బులకు కళ్ళజోడు రాదని చెప్పారు. పాప విచారించింది. ఏం చెయ్యాలో తోచలేదు. ఎలాగైనా తన పుట్టినరోజునాటికి కళ్లజోడు కొనాలని నిర్ణయించుకుంది. నాన్నగారిచ్చిన డబ్బులు కూడబెట్ట సాగింది.

© SCERT not to be republished

తాత, పాపపుట్టిన రోజుకు కీ ఇస్తే ఎగిరే విమానంబొమ్మ కొందామని డబ్బు దాచాడు. ఇప్పుడు కళ్ళజోడు అవసరమైంది. కళ్ళజోడుకూ కీ ఇస్తే ఎగిరే విమానంబొమ్మకూ డబ్బు సరిపోదు. తాత ఆలోచించి కీ ఇచ్చే విమానం బొమ్మ కొన్నాడు. ఏప్రిల్ 23వ తేదీన పాప ఉదయమే వచ్చింది. "ప్రజ్ఞా! కళ్ళు మూసుకో," అన్నాడు తాత. పాప కళ్లు మూసుకొంది. కీ ఇస్తే ఎగిరే విమానం బొమ్మ నేలమీద పెట్టాడు. కళ్ళు విప్పమన్నాడు. విమానం బొమ్మను చూసి పాప ఎగిరి గంతేసింది.



పాప తాతను కళ్ళు మూసుకోమంది. తాత కళ్లు మూసుకున్నాడు. కళ్ళద్దాలు పెట్టింది పాప. కళ్ళు తెరిచి చూశాడు రహీంతాత. ఆనందంతో, అతని కళ్ళనుంచి నీళ్ళు కారాయి. తాత, పాప మంచితనాన్ని పొగిడాడు. పాపకోసం వచ్చిన వాళ్ళ నాన్నకు ఈ విషయం తెలిసింది. ఆయన చాలా ఆనందించాడు.





3rd Telugu FL initial pages fina126 126 28-08-2012 13:33:04